సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 23 ఏప్రిల్ 2024 పేజీలు 10

## మల్కాజిగిరి

# అభివృద్ధి నా బాధ్యత

● ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ● నాలుకకు నరం లేకుండా హామీలు ఇచ్చారు
● ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసినవాడిగా ఎలా నమ్మాలో అర్థం కావడం లేదు
● లిక్కర్ అమ్మి వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు
● 2500 రూపాయల చొప్పున కోటిన్నరమందికి 40 వేల కోట్లు అవుతుంది. ఇచ్చిన హామీలకు లక్ష కోట్లు అవుతుంది. ఎలా సాధ్యమో మేధావులు వారు చర్చ పెట్టాలి ● ఎవరు సేవకులు ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేది తెలుసుకొని ఓటు వేయించండి. ● బాజాప్తా మోడీగారి దగ్గరికి వెళ్లి పనులు చేయించే సత్తా ఉన్నవాడిని. మల్కాజిగిరి అభివృద్ధి నా బాధ్యత





డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం వినాయకనగర్ (137వ డివిజన్)లో వాకర్స్ తో సమావేశమై తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించిన ఈటల రాజేందర్. ఈ సమావేశంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బీజేపీ నాయకులు వీకే మహేష్, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూమీరందరూ వేలమందిని ప్రభావితం చేయగలినవారు. రాజకీయనాయకులు ఎన్నికల ముందు ఇచ్చే హామీలు ఎన్నికల తరువాత మర్చిపోతారని చాలామందికి ఎన్నికల మీద విముఖత వచ్చింది. మిగతా 2లో

## వర్షపు నీటిని సంరక్షించి

# భూగర్భ జలాల పెంపుకు చర్యలు

● జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్
● భవిష్యత్ తరాలకు సమృద్ధిగా నీటిని అందించే దిశగా జిహెచ్ఎంసి కృషి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : ప్రాణకోటికి మూలాధారమైన నీటిని జాగ్రత్తగా కాపాడుకోవడానికి, ప్రస్తుత మన అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలకు ఉపయోగపడేలా ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి వర్షపు నీరు ఏ మాత్రం వృాఎధా చేయకుండా భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఇంట్లో తప్పని సరిగా ఇంకుడు గంతలు ఏర్పాటు చేసుకోవడానికి వర్షపు నీటిని సంరక్షించుకోవడం, వర్షపు నీటి ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించి, ఇంటి రూఫ్ పైన పడే వర్షపు నీటిని వృాఎధా చేయకుండా స్టోరేజ్ చేసి, భూగర్భ జలాలను పెంచే దిశగా జిహెచ్ఎంసి పరిధిలో చర్యలు చేపట్టారు.అందులో భాగంగా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్లో సోమవారం ప్లంబింగ్ వర్కర్లు, మేస్త్రీ లకు నగరంలో నీటి సమస్యలు రాకుండా చూడటం, తగిన పరిష్కారం, వర్షపు నీటి సంరక్షించుకోవడం, భూగర్భ జలాలు పెరిగేలా తీసుకోవాల్సిన మిగతా 2లో

## బీజేపీ ఎన్నికల కార్యాలయం

# ప్రారంభం



ముషీరాబాద్‌లో బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్, శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన పూసరాజు, అన్ని డివిజన్ల బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## నాయకులు, కార్యకర్తలు

# సమన్వయంతో పని చేయాలి

**ఎమ్మెల్యే కెపి వివేకానంద్, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి**

దుందిగల్ మేజర్ న్యూస్ : మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలువుని చ్చారు.సోమవారం దుండిగల్ మున్సి పాలిటీ బహదూర్ పల్లి లోని ఎంఎం గార్డెన్స్ నందు దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మిగతా 2లో



# అభివృద్ధి రెట్టింపు వేగంతో జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృఎద్ధి రెట్టింపు వేగంతో జరగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

31,32,33వ డివిజన్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు సుజాత , పైడి మాధవి, జ్యోతి నరసింహారెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించుకున్నామని, అలాగే నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అభివృఎద్ధి మరింత వేగవంతంగా జరగాలంటే పార్లమెంటులో కూడా మన నాయకుడే ఉండాలని అప్పుడే నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అభివృఎద్ధి రెట్టింపు వేగంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు రవి కాంత్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి ముత్యాలు, స్టాలిన్ రెడ్డి, యాదగిరి గౌడ్, నాయకులు కుమార్ రెడ్డి, గోపాల్ కృఎష్ణ ముదిరాజ్, దశరథ్, శివ, మైనారిటీ సభ్యులు ఖలీల్, మొయినుద్దీన్ ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత, మహిళా నాయకులు స్వర్ణ, సరస్వతి, మంజుల, శారదా, హైమావతి, లక్ష్మి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, యువకులు మల్లేష్ యాదవ్, ప్రవీణ్,వంశీ, అఖిల్, పాల్గొన్నారు.

# దేశం మొత్తం సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ వైపే చూస్తుంది

- గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని కిషన్ రెడ్డి ఎక్కడ ఉన్నారు?
- ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తా అన్న అంబర్ పేట్ ఫ్లై ఓవర్ పనులు కిషన్ రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదు?





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్లోని రాఘవ గార్డెన్స్ లో బి.ఆర్.ఎస్. పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్. పార్టీ ఎం.పి. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన పద్మారావు గౌడ్.. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేడే రాజీవ్ సాగర్, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామేశ్వర్ గౌడ్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లక్ష్మి ప్రసన్న, స్థానిక బి.ఆర్.ఎష్ పార్టీ నాయకులు ఆలకుంట హరి, లింగాని శ్రీనివాస్, కంది నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో అయిదు మంది ఎమ్మెల్యే లు ఉన్నాం. పట్టుబటట్టి కష్టపడి బి.ఆర్.ఎస పార్టీని గెలిపించుకుంటాం. కార్యకర్తలే పార్టీకి బలం. ప్రతి కార్యకర్తకి నేను అండగా ఉంటాను. ఈ ఐదు సంవత్సరాలలో సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కిషన్ రెడ్డి ఏం చేసిండో ప్రజలకు చెప్పాలి. ప్రజలలో బాగా అవగాహన వచ్చింది ఎందుకంటే ఒకరు పార్టీలు మారతారు. ఇంకొకరేమో దేవుళ్ళ పేరు చెప్తారు. కానీ నేను మేము ఏం చేసినం అని బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు చెప్తలేరు. అయిదు సంవత్సరాలకు కేంద్రం నుండి 25 కోట్లు వస్తాయి. వీటిని ఖర్చు పెట్టకపోతే వృధా అవుతాయి. ఇప్పుడు కిషన్ రెడ్డి చేసింది అదే. అడ్డగుట్ట ఎం.ఆర్.ఓ. కార్యాలయంలో కేవలం రేకుల షెడ్డు మాత్రం వేపించిండు. ఇది కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి చేసింది. నా సొంత నిధులతో 200 బోర్లు వేయించిన నేను ఇంకొక ఆయన దానం నాగేందర్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి పోతాడు. నిన్న అంబర్పేట్లో నేను చేసిన పాదయాత్రకు అక్కడి ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో మనం గెలుస్తున్నాం. ఏ ఓటర్ను అడిగిన పజ్జన్న మీకే వేస్తాం మేము అని అంటున్నారు. గత కొద్ది రోజుల నుండి హైదరాబాద్ మొత్తం తిరుగుతున్నా ఎక్కడ సూడు కారు అంటున్నారు. ఈసారి సొంత నియోజకవర్గంలో 60 వేల మెజార్టీ వస్తుందని తెలిపారు.

# పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం : ఓక్రిడ్జ్ ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్



హైదరాబాద్, మేజర్న్యూస్: పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యమని ఓక్రిడ్జ్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ తెలిపారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ఆధ్వర్యంలో టెడో : థాట్ లీడర్స్ ఇన్ ది మేకింగ్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఐదు నుంచి ఏడు సంవత్సరాల వయస్సు గల యువకులు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్డీజీలు), పిల్లల హక్కులపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి హెడ్ నందిని మాథుర్ మాట్లాడుతూ ఇది పిల్లల్లో ఒక మార్పును సూచిస్తుందన్నారు. మా యువ అభ్యాసకులు ప్రదర్శించే మేధో ఉత్సుకత తాదాత్మ్యతను చూడటం విశేషమైనదన్నారు. చిన్న వయస్సులోనే ప్రపంచ సమస్యలతో నిమగ్నమవ్వడం ద్వారా కేవలం నేర్చుకోవడమే కాదు, ప్రపంచాన్ని చూడగలుగుతారని తెలిపారు. 2019 నుంచి ఓక్రిడ్జ్తో అనుబంధం ఉన్న తల్లిదండ్రులు డాక్టర్ శ్రావ్య.. ఆమె ఐదేళ్ల కుమార్తె సుహాన్ని 32 మంది యువ వక్తలతో కలిసి వేదిక పైకి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఈ వేదిక అసాధారణమైనదన్నారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి ప్రయత్నాలను ప్రదర్శించింది. చిన్న వయస్సు నుంచే సమగ్ర అభివృఎద్ధి, ప్రపంచ పౌరసత్వాన్ని పెంపొందించడంలో ఓక్రిడ్జ్ నిబద్ధతను తెలియజేస్తుంది. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి గురించి

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, బాచుపల్లి నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్లో సభ్యుడు. ఇది 33 దేశాలలో 85 పాఠశాలలను కలిగి ఉంది. గ్లోబల్ నెట్వర్క్లో భాగంగా ఓక్రిడ్జ్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న సంఘం నుంచి ప్రయోజనం పొందుతారు. విస్తృఎతమైన వనరులతో పాఠశాలలు అత్యుత్తమ బోధన, అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేసే అసమానమైన ప్రపంచ అవకాశాలకు అందిస్తారు.

ఓక్రిడ్జ్ బాచుపల్లి హైదరాబాద్లోని 3వ బెస్ట్ ఇంటర్నేషనల్ స్కూల్గా నిలిచింది. టైమ్స్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ ర్యాంకింగ్ 2023 ప్రకారం నార్త్వెస్ట్ రీజియన్లో నెంబర్ వన్ పాఠశాలగా ప్రతిష్టాత్మకమైన టైటిల్ కలిగి ఉంది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 21-22 ద్వారా హైదరాబాద్, తెలంగాణలోని టాప్ 3 ఇంటర్నేషనల్ డే స్కూల్స్లో కూడా గుర్తింపు పొందింది.

# క్యాన్సర్ నియంత్రణలో పురోగతి - ముందడుగు, సవాళ్లు

## డాక్టర్ రాజేందర్ బిశెట్టి



హైదరాబాద్, మేజర్న్యూస్: క్యాన్సర్ ఒక్కప్పుడు అధిగమించలేని వ్యాధి గా బావించబడి భయాందోళనలకు గురిచేసిన , ఇప్పుడు నియంత్రణ, నిర్వాహణలో చాలా వురోగతి సాధించింది. అసాధారణమైన వురోగతి సాధించినప్పటికీ, ఇంకా చాలా సవాళ్లు మిగిలి ఉన్నాయి, ఈ సవాల్లే ఈ భయంకరమైన వ్యాధిని ఎదుర్కొనేందుకు చేసే సమరంలో ఆవిష్కరణకు అవకాశం కల్పిస్తున్నాయి.క్యాన్సర్ నియంత్రణలో వురోగమనాలు బహుముఖంగా ఉన్నాయి, ప్రారంభ గుర్తింపు పద్ధతుల నుండి నవ్య చికిత్సా పద్ధతుల వరకు. రొమ్ము క్యాన్సర్కు మామోగ్రఫీ, కొలొరెక్టల్ క్యాన్సర్కు కొలొనోస్కోపీలు వంటి స్క్రీనింగ్ ప్రోగ్రామ్లు, వాటి ప్రారంభ దశలలో ప్రాణాంతక లక్షణాలను గుర్తించడంలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం క్యాన్సర్ను ఖచ్చితంగా దశలవారీగా నిర్వహించడానికి తాజా పద్ధతులు, ఇది డయాగ్నొస్టిక్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు వ్యక్తిగత రోగులకు వ్యూహాత్మక చికిత్సా పద్ధతులను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది.వ్యక్తిగతీకరించిన ఔషధం వైద్య ఆగమనం కణితి పెరుగుదలను ప్రేరేపించే నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలను లక్ష్యంగా చేసుకుని క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఇమ్యునోథెరపీ మరియు టార్గెటెడ్ మాలిక్యులర్ థెరపీల వంటి చికిత్సలు కొన్ని రకాల క్యాన్సర్ల పట్ల విశేషమైన సామర్థ్యాన్ని చూపించాయి, ఇది గతంలో పరిమిత చికిత్స ఎంపికలు ఉన్న రోగులల మనసుల్లో కొత్త ఆశను చిగురింపజేస్తున్నాయి.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ నాయకుడు తెలంగాణ పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా, బలబ్రహ్మ చారి కుమార్తె వివాహ వేడుకలకు హాజరైన తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా,అశోక్ ఉక్కుల ఉపాధ్యక్షుడు డా,మోహనచరి, ఓల్డ్ సిటీ ఉపాధ్యక్షుడు డా,అబ్దుల్ కావేరి, డా,శంకరచారి, డా,ఉపేందర్ గౌడ్, డా,నాగబాబు,డా, నగేష్, డా, సల్వాచారి, మరియు సిపి డబ్ల్యూ ఏ భూ ఎందము రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా సయ్యద్ అరిఫ్ఉద్దీన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా శంభశివరావు ,మరియు గ్రేటర్ హైదారాబాద్ సెక్రటరీ డా సయ్యద్ అబ్దుల్ హక్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT::AT HAYATHNAGAR**
O.S.No. 278 Of 2024
Between:-
Jonnada Balvanth Reddy & others ...PLAINTIFFS
And
The Commissioner, Turkayamjal Municipality and another ...DEFENDANTS
To
All Concerned
That the above named plaintiffs have filed the above suit for declaration that they are the legal heirs of the deceased Late Jonnada Krishna Reddy for the property mentioned below, and the said matter is now posted to 03-05-2024. If any person has got any objection for granting the said relief may appear before the Hon'ble court on the above said date at 10.30 AM either in person or through an advocate, failing which the matter will be decided as per law. Hence this notice.
SCHEDULE OF PROPERT-A
Open plot bearing no.433, admeasuring 448 Sq. Yards or 374 Sq. Mtrs., in Survey No.47, 48, 49 and 50, situated at Turkayamjal village, Hayathnagar Revenue Mandal (now Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by: NORTH: 30 Feet Road, SOUTH : Plot No.432, EAST: Plot No.463, WEST,: 40 Feet Road
SCHEDULE OF PROPERT-B
i) House bearing No.4-54, admeasuring 100 Sq. Yards, situated at Kurmaguda village, Turkayamjal, Hayathnagar Revenue Mandal (Now Abdullaurmet Revenue Mandal), Ranga Reddy District.
ii) House bearing No.4-54/1, admeasuring 100 Sq. Yards, situated at Kurmaguda village, Turkayamjal, Hayathnagar Revenue Mandal (Now Abdullaurmet Revenue Mandal), Ranga Reddy District.
(By the order of the court)
**S. Madhusudhan Reddy,**
**P. Girivardhan Reddy**
Advocates, H.No.2-4-514, Plot No.2, Road No.4, New Nagole Colony, Hyderabad - 500102. Mobile: 9440724909

**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE. HAYATHNAGAR RANGA REDDY DISTRICT. AT HAYATHNAGAR**
O.S.No. 236 of 2024
Between:-
Durgesh Joshi ..Plaintiff
And
I. Tahsildar, Abdullapurmet Mandal, Ranga Reddy District
2. All Concerned ..Defendants
To
ALL CONCERNED
Take notice that the Plaintiff has filed the above suit for Declaration declaring the Plaintiff is the Legal Heir and Successor of the deceased Smt. Manju Bai Joshi, W/o. Satyanarayana Joshi, who died on 29-09-2007 and consequently declare him as the absolute Owner and Possessor of the Suit Schedule Property against the Defendants and the suit is stands posted to 30-04-2024. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 30-04-2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of Open Land bearing Plot No.670, admeasuring 200 Sq.yards or its equivalent to 167.23 Sq.mtrs. in Sy.Nos.7, 8. 9, 10. 11. 12/A. 12/1 A. 12/C and 12/12 E. situated at PIGLIPUR Village. now Abdullapurmet Revenue Mandal (Erstwhile Hayathnagar Revenue Mandal) Ranga Reddy District and bounded by: NORTH: Plot No.669 SOUTH: Plot No.671, EAST : 40' feet wide Road, WEST Plot No.732
(BY ORDER OF COURT)
**(U.NAGA SUDHA)** Advocate, Hayathnagar, R.R.Dist, Counsel for the Plaintiff, Cell: 6309559442

# ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో షేఖ్ షాజహాన్

- మల్కాజ్ గిరిలో ఈటల గెలుపు ఖాయం
- క్రిస్టియన్, ముస్లింలు సైతం బిజెపికి ఓట్లు వేయాలి
- బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ షాజహాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచార సభలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల మైనార్టీ ఇన్చార్జ్ షేఖ్ షాజహాన్ పాల్గొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని వర్గాల కోసం కష్టపడి పని చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా లాంటి కష్ట కాలంలో ప్రజలను ఆదుకొని నిరుపేదలకు ఇప్పటికీ కోట్లాదిమందికి ఉచితంగా రేషన్ బియ్యం అందజేసి నిరుపేదల ఆకలిని తీర్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేనన్నారు. ముస్లిం మైనార్టీలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా షేఖ్ షాజహాన్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ అన్నారు. 1982లో రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ రెండుసార్లు అధికారాన్ని కైవసం చేసుకుని దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మన దేశ ప్రజలు ప్రపంచం వైపు చూస్తుంటే ప్రపంచమంతా మోడీ వైపు చూస్తుందని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో రెండవ స్థాయిలో నిలిపిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. త్రిబుల్ తలాఖ్, కాశ్మీర్ కు రాష్ట్ర హోదా, మహిళా బిల్లు ఆమోదం లాంటి ప్రయోగాత్మక నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజాస్వామ్య చరిత్రలో కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృా ఎద్ధికి లక్షలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృాఎద్ధి చేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదేనన్నారు.

## దేవాలయం పునః నిర్మాణ పనులకు శంకుస్థాపలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : 131 కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ శ్రీ కామాక్షి సమేత ఏకాంబరనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పునః నిర్మాణ పనులకు సోమవారం ఆలయ ధర్మకర్తలు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరిష్ తో కలిపి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత 32 ఏళ్ల క్రితం మా నాన్న కేఎం. పాండు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయం ఎంతో మహిమాన్వితంగా దినదినాభివృాఎద్ధి చెందుతుందని అన్నారు. ఈ ఆలయ వునఃనిర్మాణ పనులను తిరిగి నా చేతులమీదుగా చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, బాలయ్య, రమేశ్ యాదవ, శ్రీనివాస్, బ్రిజేష్, యాదగిరి, సంజీవరెడ్డి, అక్బర్, నసీర్, వెంకటేష్, అజయ్, రమణారెడ్డి, మధు, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, శివానంద్, మల్లేష్, నాగన్న, పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి, కృాఎష్ణారెడ్డి, నరేందర్, అరుణ, మనోహర, వుష్ప, నీలిమ, భాగ్య, రజియా, మైసమ్మ, మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి మహేష్, ప్రధాన కార్యదర్శి ఖలీల్, ఆలయ కమిటీ చైర్మన్ సురేష్, ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, నారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, మధు, అరుణ్, కెవిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణను సత్కరించిన తహసీల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా వర్కల సత్యనారాయణ ఐదోసారి ఏకగ్రీవంగా ఏన్నికైన సందర్భంగా సోమవారం నాంపల్లి మండల కార్యాలయంలో మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్ ప్రత్యేకంగా వర్కల సత్యనారాయణను పూలబోకే అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అనంతరం తహసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా వర్కల సత్యనారాయణ ఏకంగా ఐదోసారి ఏకగ్రీవంగా ఏన్నిక కావడంతో ఎంతో ప్రశంసనీయమన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగులకు ఆయనపట్ల ఉన్న నమ్మకం,విశ్వాసమే అందుకు ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ డి. హారిక,మండల గిర్దావర్ అశ్విన్‌కుమార్,వి.ఆర్.ఓ. వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పల్లెపాటి నరేష్,జూనియర్ అసిస్టెంట్లు శిరీషా,బాల్‌రాజ్,వి.ఆర్.ఓ.లు శివా,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొని జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.



## పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎంపీ నామినేషన్‌కు ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అట్టహాసంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎంపీ నామినేషన్ జరిగింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరారు. నామపత్రాల దాఖలుకు ముందు భారీ ర్యాలీలు, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది వాహనాలతో పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎంపీ నామినేషన్లకు ర్యాలీగా ప్రారంభమై కాంగ్రెస్ బహిరంగ సభకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృా ఎతంగా తీసుకెళుతూ తమ ప్రభుత్వం వస్తే ఏం చేస్తుందో స్పష్టంగా కాంగ్రెస్ వివరిస్తుందని కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి అన్నారు.

## సంపులో పడి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. నీటి సంవులో పడి సాఫ్ట్ వేర్ ఉద్యోగి వ్మృాఎతి చెందాడు. అంజయ్యనగర్ లోని హాస్టల్ లో ప్రమాదం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన ఆర్టీసీ ఉద్యోగి ఖలీల్ కుమారుడు అక్మల్ సుఫియాన్ ఖమ్మంలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. శిక్షణ నిమిత్తం అక్మల్ను కంపెనీ వారు హైదరాబాద్కు పంపించి, గచ్చిబౌలి అంజయ్యనగర్లోని ఓ అపార్ట్మెంట్లో ఉండేందుకు నివాసం ఏర్పాటు చేశారు. ఉదయం వ్యాయామశాలకు వెళ్లిన అతను అరటిపండ్లు కొనుక్కుని ఫ్లాట్కు బయలుదేరాడు. అప్పటికే, ఇంటి యజమాని ఆవరణలో ఉన్న సంవులో మోటార్ వేసి, ఇంట్లోకి వెళ్లిపోయాడు.ఇదే సమయంలో అపార్ట్మెంట్కు వచ్చిన అక్మల్ సంవు తీసి ఉండటాన్ని గమనించక, అందులో పడిపోయాడు. ఏదో శబ్దం రాగా బయటికి వచ్చి గమనించిన యజమాని, సంవులో చూసినా లోతుగా ఉండటంతో కనిపించలేదు. పక్కనే అరటి పండ్ల కవర్ పడి ఉండటాన్ని గమనించి, అనుమానంతో సీసీ కెమెరాల్లోని ధృాశ్యాలను పరిశీలించగా విషయం తెలిసింది. వెంటనే సంవులోకి దిగి సహాయక చర్యలు చేపట్టినా అప్పటికే అక్మల్ మృా ఎతిచెందాడు. కాగా ఈ దృాఎశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'బీఆర్ఎస్'దే గెలుపు-ముఠా జయసింహ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కవాడిగూడలో బీఆఎర్‌స్ ఎన్నికల ప్రచారం కార్యకర్తల్లో జోష్ నింపింది. బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుం టుందన్నారు. బీఆర్ఎస్‌దే గెలుపు అన్నారు.అన్ని డివిజన్ల కార్యకర్తలను పలుకరిస్తూ వారిలో జోష్ నింపారు ముఠాజయసింహ.ముఠాపద్మానరేశ్, పోతల శ్రీకాంత్, వై.శ్రీనివాస్ , ముచ్చకుర్తి ప్రభాకర్,పెంటారెడ్డి, ముడారపు రాకేశ్‌కుమార్,పోతుల శ్రీనివాస్ తదితరులు కవాడిగూడ పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణాలతో ఆధ్యాత్మిక సౌరభం

### కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక సౌరభం చోటు చేసుకుంటుందని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ లో శ్రీ కామాక్షి సమేత ఏకాంబ్రాణాత, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ, సంక్షేమ సంఘం వారి యొక్క ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లు ముఖ్యఅతిదులుగా విచ్చేసి ఆలయ స్లాబ్ విస్తీర్ణకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం ఈ ఆలయం తమ వంతు సహాయ సహకారాలతో నిర్మించబడిందన్నారు. మళ్లీ ఇప్పుడు ఆలయ అభివృాఎద్ధి కొరకు, నిర్మించబోతున్న స్లాబుల విస్తీర్ణకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ్రాల మహేష్, ప్రధాన కార్యదర్శి ఖలీల్, ఉపాధ్యక్షులు నాగరాజ్, మధు, కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేష్, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, రఘునాథ్ రెడ్డి, బాలరాజ్, ఆలయ స్థానాచార్యులు శ్రీరంగం శ్రీనివాస చార్యులు, కాలనీ వాసులు ఇంద్రసేనారెడ్డి, నారాయణరెడ్డి, నారాయణపిల్లే, దామోదర్ రెడ్డి, కెబిఆర్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, నాగార్జున గౌడ్, నాగార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత నామినేషన్

## సీఎం సభకు భారీగా తరలిన నాయకులు కార్యకర్తలు

సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయడంతో సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బస్సులలో కార్లలో పార్టీ కార్యకర్తలు మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా తరలి వెళ్లారు. కూకట్ పల్లి నుంచి బయలుదేరిన బస్సు ర్యాలీని నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్యకర్తలు జై కాంగ్రెస్ జై పట్నం సునీత కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి పదేళ్ల పాలనతో దేశవ్యాప్తంగా ప్రజలు విసిగిపోయారని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని.. రాహుల్ గాంధీ ప్రధానిని పదవిని అధిష్టించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

# సీఈఓ ఇండియా పేరుతో జాతీయ స్థాయి కార్యక్రమం

## బిలియన్ మెన్ కుంట శ్రీనివాస్ రెడ్డి

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ :దేశంలోని యువతతో కలిసి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడతామని, భారతదేశం ఎకనామికల్ వరల్డ్ నుంచి ట్రెయాంగిల్ వరల్డ్‌లోకి రూపాంతరం చెందాల్సిన అవసరం ఉందని బిలియన్ మ్యాన్, కెఎంపిఎస్ సంస్థ వ్యవస్థాపకులు కుంట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ,దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... మన దేశం ఆధ్యాత్మిక ప్రపంచం, వ్యాపార ప్రపంచం, సేవారంగ ప్రపంచం అనే ట్రెయాంగిల్ ప్రపంచం దిశగా అభివృఎద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తమ సంస్థ ఆధ్వర్యంలో సీఈఓ ఇండియా పేరుతో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు ఆయన వెల్లడించారు. దేశంలోని యువతకు మన ఆధ్యాత్మిక సంపదను అందించాలని, అదేవిధంగా ఐటీ,బిపివోలతో పాటు వ్యాపార రంగాలలో మరింత అభివృఎద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.అందుకోసం తాము చేపట్టనున్న సీఈఓ ఇండియా అనే కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐలతో పాటు పలు వురు ప్రముఖుల సహ కారంతో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా దేశం లోని యువతను ప్రోత్స హిస్తూ వారి నూతన ఐడియాలను, ఆవి ష్కరణలను ముందుకు తీసు కువస్తామన్నారు. దేశవ్యాప్తంగా వంద బ్యాఎందాలతో రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించేందుకు కృషిచేస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిపించాలి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గల్లి నుంచి ఢిల్లీ దాకా మహిళలకు యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృఎద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు . బాలనగర్ పార్టీ నాయకురాలు వుష్ప రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ , బిజెపికి చెందిన పలువురు కార్యకర్తలు ఆదివారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశానికి, అభివృఎద్ధికి దశ దిశ చూపిస్తుందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పెద్ద మెజారిటీతో గెలుస్తుందన్నారు పాంచ్ న్యాయ ఆరుగారింటిలో పథకాలు కచ్చితంగా అమలు చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయుడు రినిష్ రెడ్డి, వుష్ప రెడ్డి, వులి శివకుమార్ గౌడ్, వులి శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :శ్రీ హనుమజ్జయంతి పర్వ దిన మును పురస్క రించు కొని శ్రీ కర్మన్ ఘాట్ హను మాన్ దేవ స్థాన ములో స్వామి వారికి ఉ.5.00 గం.లకు ప్రత్యేక సింధూర అభిషేకము, అలం కరణ అనంతరము ఉ.7 గం.ల నుండి మ. 1 గం. వరకు తిరిగి సా.4.30 నుండి 9 గం.ల వరకు భక్తులకు ప్రత్యేక దర్శనములు, అర్చనలు, ఆకు పూజలు నిర్వహించబడును.
సా. 6.00 గం.ల నుండి శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమత్ రథోత్సవము ఉ.5.00 గం.ల నుండి 6.30 ని.ల వరకు సింధూర అభిషేక టిక్కెట్ పొందిన భక్తులకు మాత్రమే అంతరాలయ దర్శనములకు అనుమతించబడును. ఇతర భక్తులకు ఉ.7.00 గం.ల నుండి సాధారణ / ప్రత్యేక దర్శనములు కల్పించబడును.ఈ సందర్భంగా ఆలయమునకు విచ్చేయు భక్తుల సౌకర్యర్థము మంచి నీరు, వేసవి తాపం నుండి ఉపశమనానికి చల్లని మజ్జిగ, ఉచిత ప్రసాద వితరణ, ప్రత్యేక క్యూ లైన్ల ఏర్పాటు, అన్ని అమ్మకము ప్రసాదములు అందుబాటులో ఉంచుటకు ఏర్పాట్లు చేయడమైనద నీ ఆలయ ఈవో పాలకమండలి సంయుక్తంగా ప్రకటనలో తెలిపారు.

## కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిసిన..
## తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్ సోమవారం కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ కు పూలేబొకే అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృఎషి చేయాలి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఈ కారణంగా తాను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృఎషి చేస్తానని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.

## బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలోని సనత్ నగర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌టి కాలనీ, సుభాష్ నగర్ కాలనీ చెందిన బీజేపీ కార్యకర్తలు భారీగా సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో బీజేపీ కి చెందిన 80 మంది యువకులను డాక్టర్ కోట నీలిమ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పాలన చూసి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని తెలిపారు. రవికాంత్, శ్రీధర్, నరేష్, రోహిత్, రాహుల్ తదితరులు పార్టీలో చేరారు.

# ఆలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గ నగర్ కాలనీ లో నెలకొని ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మదేవి సింహ వాహనం బలిపీఠం పోతాలింగం శిఖరం నూతన ఆలయ వునఃప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . కార్యక్రమంలో శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు చీర శ్రీనివాస్,చీర సురేష్,ఇమ్మిడి బీరప్ప,చీర గణేష్,సిద్దాల నర్సింహా,బెజవాడ గణేష్,ఇమ్మిడి శ్రీశైలం,ఇమ్మిడి రాములు,ఇమ్మిడి సింగమయ్య,చీర శ్రీశైలం,చీర శివకుమార్,చీర తిరుమలేష్,సిద్దాల పొచయ్య,చీర రవి,చీర ఓంప్రకాశ్,ఇమ్మిడి కృఎష్ణ,ఇమ్మిడి జంగయ్య మరియు పలువురు నాయకులు సుంకోజు కృఎష్ణమాచారి,అంజిరెడ్డి,సదానంద్ రెడ్డి,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతం స్కాలర్ రాఘవేందర్ ఆవులకు పీహెచ్‌డీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రాఘ వేందర్ ఆవుల డాక్టరేయకు అర్హత సాధించారు. 'మెక్రోవేవ్ అసిస్టెడ్, ఉత్ప్రేరకం-రహిత సంశ్లేషణ, ఇండోలిల్-క్రోమెనో నూతన హైబ్రిడ్ మాలిక్యూల్స్ - సిరిడిన్, పేరజోలోన్, క్రోమ్నో అనలాగ్లు, యాంటీ -సుక్రోబయల్ యాక్టివిటీ కోసం వాటి బయోలాజికల్ మూల్యాంకనాలు' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరతాబాబు హరిదాస్యం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం నూతన హెటెరో సెక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ, వాటి జీవసంబంధ కార్యకలాపాల మూల్యాంకనం అని తెలిపారు. నూతన బహుళ భాగాల ప్రతిచర్యలు అభివృఎద్ధి చేసి, ఆమోదయోగ్యమైన ప్రతిచర్య విధానం ప్రతిపాదించామన్నారు. సంశ్లేషణ చేసిన ఉత్పన్నాలు వాటి యాంటీమెక్రోబయల్ కార్యకలాపాల కోసం మూల్యాంకనం చేశానుని, డాకింగ్ అధ్యయనాలు నిర్వహించినట్టు తెలిపారు .ఈ సమ్మేళనాలు కొత్త యాంటీ బాక్టీరియల్ ఆవిష్కరణలకు ఉపయోగకరమైన ప్రధాన అణువులుగా ఉపయోగపడతాయని తెలియజేశారు. రాఘవేందర్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డి వీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య

మంగళవారం
23 ఏప్రిల్ 2024

# ధరిత్రిని కాపాడుకుంటామంటూ జాగృతి బృందం ప్రమాణం

● భూమాతకు నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుందాం ● భూమాతను కాపాడుకుందాం

● ఇంకుడు గుంతలు ఏర్పాటు చేద్దాం - వర్షపు నీటిని ఒడిసి పడుదాం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ దరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వనస్థలిపురం శారదానగర్ పార్క్‌లో ధరిత్రి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు చెత్త కుప్పను తలపించే విధంగా ఉన్న ఇంకుడు గుంతను తిరిగి పునరుద్ధరించారు. భూ మాత గర్భశోకానికి కారణమయ్యే ఒక్క సారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో తిరిగి వాడుకునే స్టీల్ వస్తువులతోనే కార్యక్రమాలు జరుపుకుంటామని ఈ సందర్భంగా కాలనీ వాసులు చర్చించుకున్నారు. భూ సారాన్ని తగ్గించే కృత్రిమ ఎరువులు, హానికారక వంట ఇంటి అంట్లు తోమే రసాయన సబ్బులు, వాషింగ్ సర్ఫుల వాడకాన్ని తగ్గిస్తు భూమాతను కాపాడుకుందాం అంటూ సభ్యులతో శారదానగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి కె.ఎల్. నర్సింహ్మారావు ప్రమాణం చేయించారు. భూమిని మనం కాపాడితే ఆ భూమాత మనల్ని రక్షిస్తుంది చెట్టు,చేమ, జంతుజాలం, అన్నింటికి ఆహార సంపదలను సమకూర్చి కన్నతల్లిలా తనలో సృష్టి అంతటినీ ఇముడ్చుకునేది భూమాతే జీవం ఉన్నా, కాల ధర్మం చెందినా, పక్షపాత ధోరణి లేకుండా సమానత్వాన్ని చూసేది భూమాతే, మహదాకాశం నుండి మార్పులు చేర్పులు జరిగి, వాయువు అగ్ని, అన్ని భూమిలో లయమై, అందరికి బతుకు తెరువు ఆహారాన్ని కల్పించేది భూ మాతే ... భూ మాత రుణం తీర్చుకోవడం అంటే కేవలం పాతఃకాల ప్రమాణంతో సరిపోదు, భూమికి నష్టం వాటిల్లకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా డా. శిరిపురం అప్పారావు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొదలుపెట్టాకే పర్యావరణ కాలుష్యం పెరిగిందని, కాలుష్య నివారణకు మాటలే తప్ప ఏ ప్రభుత్వం చేతల్లో చర్యలు తీసుకోవడం లేదని సామాజిక సేవకులు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎవరు ఏమి చేయకపోయినా మానవులుగా మన కర్తవ్యాన్ని మనం పాటించాలని మానవులుగా మనం భూమిపై ఇంకొన్నాళ్లు నివసించడం కోసం మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తించాలని మూర్తి సూచించారు. మనను కాపాడే భూమాత నుంచి జల్లెడకు చిల్లులు ఉండే విధంగా నిత్యం వేలాది బోర్ వెల్స్ అత్యంత లోతుగా త్రవ్వి నీటిని ఆకాశ హర్మ్యాల ఎత్తుకు నిత్యం 24 గంటలు తీసుకొని పోవడం వలన పరిసర ప్రాంతాల వారికి కనీసం త్రాగునీటికి కూడా కట కట లాడే పరిస్తితి ఏర్పడిందని శారదానగర్ కాలనీ కార్యదర్శి కె.ఎల్. నర్సింహ్మారావు తెలిపారు. భూమాతకు ఇన్ని రంధ్రాలు చేసే మనం కనీసం కొంత మేర అయినా తిరిగి ఇంకుడు గుంతలు తవ్వి వర్షపు నీటిని భూమిలోకి పంపే ప్రయత్నం చేయడం లేదని నర్సింహ్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త కొండవీటి రాజేందర్‌రెడ్డి, శారదానగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్.ఎన్ రావు, సహాయ కార్యదర్శి కె. ఇందిర, సభ్యులు డి అరుణ, ఏ. బాలక్రిష్ణ, సీనియర్ సిటిజన్స్‌ఫోరం అధ్యక్షులు వి.ఆర్.కె హనుమంతరావు, భావరాజు ప్రసాద్, నివాసులు శ్రీనివాస్, యాదగిరిరావు, రామక్రిష్ణ, డాక్టర్ యస్. అప్పారావు, జాగృతి బృందం శ్రీరంగనాద్, యాదా రామలింగేశ్వర్‌రావు, మంగపతిరావు, శ్రీరాములుగౌడ్, ప్రభాకర్, రవిశర్మ, సత్యనారాయణ, స్రవంతి, చంద్రశేఖర్, మహేష్ పాల్గొన్నారు.

## బోనస్ షేర్ల జాబితా కోసం ట్రేడింగ్ ఆమోదం పొందిన లోరెంజీ అపెరల్స్ లిమిటెడ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:1 రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ, డిజైనింగ్ మరియు మార్కెటింగ్ రంగాలలో ప్రముఖమైన లోరెంజీ అపెరల్స్ లిమిటెడ్, 16 ఏప్రిల్ 2024 నుండి అమలులోకి వచ్చే ఎన్ .ఎస్.ఈ మరియు బి.ఎస్. ఈ నుండి తన బోనస్ షేర్లను లిస్టింగ్ చేయడానికి ట్రేడింగ్ ఆమోదాన్ని పొందినట్లు ప్రకటించిం ది.లోరెంజీ అపెరల్స్ లిమిటెడ్, పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ విభిన్నమైన ఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా రెడీమేడ్ వస్త్రాల తయారీ, రూపకల్పన మరియు మార్కెటింగ్ రంగంలో ప్రముఖ ఆటగాడు. ఫార్మల్, సెమీ-ఫార్మల్ మరియు క్యాజువల్ వేర్ యొక్క సమగ్ర శ్రేణితో, సమకాలీన పోకడలు మరియు టైమ్లెస్ స్టైల్స్తో ప్రతిధ్వనించే నాణ్యమైన దుస్తులను అందించడంలో ఇది గర్విస్తుంది. రిటైల్ అవుట్లెట్లు మరియు ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్ల ద్వారా ఆపరేటింగ్, కంపెనీ తన ఖాతాదారులకు ప్రాప్యత మరియు సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది.కటింగ్, కుట్టడం, కుట్టుపని, పూర్తి చేయడం, తనిఖీ చేయడం మరియు ప్యాకింగ్ చేయడం వంటి వాటితో కూడిన ఖచ్చితమైన వస్త్ర తయారీ ప్రక్రియ దాని కార్యకలాపాల యొక్క గుండె వద్ద ఉంది. కఠినమైన నాణ్యతా ప్రమాణాలను కొనసాగిస్తూనే, లోరెంజీ అపెరల్స్ లిమిటెడ్, జాబ్ వర్క్ ప్రాతిపదికన గార్మెంట్ ఉత్పత్తి కోసం థర్డ్-పార్టీ కాంట్రాక్టర్లతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను కూడా నిర్వహిస్తుంది. ఈ సహకారాలలో డిజైన్లు, నమూనాలు, నాణ్యతా ప్రమాణాలు మరియు ఫాబ్రిక్ ప్రాధాన్యతలతో సహా వివరణాత్మక సాంకేతిక వివరణల వ్యాప్తి ఉంటుంది. బాహ్య తయారీదారుల నైపుణ్యాన్ని పెంచడం ద్వారా మరియు ఖచ్చితమైన మార్గదర్శకాలను అందించడం ద్వారా, విశ్వసనీయమైన సహకారుల నెట్వర్క్ను ప్రోత్సహిస్తూ, అసాధారణమైన దుస్తులు కోసం కంపెనీ తన దృాఎష్టిని సాకారం చేస్తుంది..



కాప్రా, మేజర్ న్యూస్.. మల్కాజిగిరి పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యమని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ నుండి నేతలు సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రజాధారణ కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటర్లు ఆదరించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నారాయణ, ఎన్. నర్సింహా,నర్సింహా రావు,మిరియాల సాయిలు,స్వామి దాస్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# 29న భువనగిరి పార్లమెంట్ హైదరాబాద్ సెటిలర్స్ సమావేశం

● ప్రజా ఉద్యమాల నేత జహంగీర్‌ను గెలిపించుకుందాం ● అభ్యుదయ వాదులను చట్ట సభలకు పంపుదాం

● సన్నాహక సమావేశంలో వామ పక్ష కార్యకర్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత కమ్యూనిష్టు పార్టీ మార్క్సిస్ట్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కాంక్షిస్తు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని హైదరాబాద్ సెటిలర్స్ ముఖ్యుల సమావేశం గంటె పాక ముత్యాలు అధ్యక్షతన సోమవారం మన్సూరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమోహన్, జిల్లా కమిటి సభ్యులు కీసరి నర్సిరెడ్డిలు హాజరై మాట్లాడుతూ నేడు దేశంలో ప్రజాస్వామ్య, అంకితతత్వం రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తున్న మత తత్వ బిజెపిని ఓడించాలన్నారు. అందుకోసం ఈనెల 29వ తేదీన మన్సూరాబాద్‌లోని ఎం.ఇ రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించనున్న భువగిరి పార్లమెంట్ పరిధి హైదరాబాద్ సెటిలర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి వామ పక్ష అభిమానులు, అభ్యుదయ వాదులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. చిన్న తనం నుంచే విద్యార్థి ఉద్యమాలలో పాల్గొని ఉద్యమ నాయకుడుగా ఎదిగి సిపిఎం పార్టీ నాయకుడుగా ప్రజా ఉద్యమాలలో ఉంటు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు జహంగీర్ లాంటి ఉద్యమ నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకోసం 29 న జరిగే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి, చంద్రమోహన్‌లు కోరారు. ఈ సమావేశంలో గంటెపాక ముత్యాలు, ఆలేటి ఎల్లయ్య, సిహెచ్. వెంకన్న, కనకయ్య, యాదిరెడ్డి, ఏబూసి నర్సింహ్మ, ఎం.నరహరి, జనార్ధన్, వెంకట్‌రెడ్డి, సిహెచ్.నర్సిరెడ్డి, సైదులు, శంకరయ్య, అనిల్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన పట్నం సునీత మహేందర్ రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డితో కలిసి అంతాయ్ పల్లి కాంగ్రెస్ బహిరంగ సభకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, సుబ్బరెడ్డి, తలారి సాయి ముదిరాజ్, మహేందర్, ఆయా డివిజన్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు,

## హనుమాన్ జయంతి వేడుకలకు సిద్ధం అయిన గోడేకిఖబర్‌లోని సంకట హరణ్ హనుమాన్‌జీ దేవాలయం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరం మంగళ్‌హాట్ సీతారాంపేట్-పాన్‌మండీ ప్రధాన రోడ్డు మార్గంలో వెలసిన చారిత్రాత్మకమైన దేవాలయం "శ్రీసంకట్ హరణ్ హనుమాన్ దక్షిణ ముఖ్ దేవాలయం"లో మంగళవారం నిర్వహించే శ్రీహనుమాన్ జయంతి వేడుకలకు విచ్చేసే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అమిత్ వ్యాస్ తెలిపారు. ప్రతి ఏటా ఇక్కడి దేవాలయానికి స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాలనుంచికూడ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకుంటారని ఆయన చెప్పారు. ఆలయాన్ని దేదీవ్యమానంగా,అందంగా,విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేసినట్లు అమిత్ వ్యాస్ తెలిపారు. అ భక్తుల కొంగు బంగారంగా భక్తులనుంచి ప్రత్యేక ఆదరణను చూరగొంటున్న ఇక్కడి దేవాలయానికి ఏవరైతే కష్టాలతో వచ్చి స్వామివారిని శ్రద్ధా,భక్తితో తమ కష్టాలను శ్రీసంకట్ హరణ్ హనుమాన్‌జీకి విన్నవిస్తే, వాటిని కేవలం 41 రోజుల్లో స్వామివారు భక్తుల కష్టాలను తీరుస్తున్నందునే, చాలా ఏళ్లుగా ఇక్కడి దేవాలయానికి విచ్చేసే భక్తుల నమ్మకం.తమ కష్టాలను స్వామివారికి విన్నవించుకుని గుడిచుట్టు ప్రదక్షిణలుచేసి,తమ కోరిన కోర్కేలను తీర్చుకుంటారని ఆలయ కమిటీ చైర్మన్ అమిత్ వ్యాస్ తెలిపారు. ఇక్కడి దేవాలయాన్ని సందర్శించిన భక్తులు తప్పని





సరిగ్గా భక్తి విశ్వాసంతో శ్రీసంకట్‌హరణ్ శ్రీహనుమాన్‌జీ విగ్రహంచుట్టు 41 రోజులపాటు 108సార్లు ప్రదక్షిణలుచేస్తే,తప్పకుండ వారు అనుకున్న కోర్కేలు తీరుతాయని, ఇక్కడి హనుమాన్‌జీ దక్షిణ ముఖంవైపున ఉండడంవల్లనే, ఈ దేవాలయాన్ని శ్రీ సంకట్ హరణ్ శ్రీహనుమాన్‌జీ దక్షిణముఖ్ దేవాలయంగాకూడ పిలుస్తారని ఆలయ కమిటీ చైర్మన్ అమిత్ వ్యాస్ మహరాజ్ "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

## జంట నగరాల అఖిలభారత సగర మహాసభ నూతన కమిటీ ప్రకటన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల అఖిలభారత సగర మహాసభ నూతన కమిటీని ఈనెల 18న ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అఖిలభారత సగర మహాసభ నేతలు వెల్లడించారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సగరు కుటుంబీకుల సంక్షేమం కోసం 1954లో స్థాపించబడిన ఈ సంఘం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ ద్వారా సగర పేద పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ, మెరిట్ స్కాలర్షిప్ లు, సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సగరులను బిసి (డి )నుంచి ఏ లోకి మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో సగర గర్జనను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ఎన్నికను ఎలక్షన్ ఆఫీసర్ ఎం విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 14 వరకు దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. వచ్చిన దరఖాస్తులను స్క్రూటిని చేసి ,ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నామని చెప్పారు. నూతన అధ్యక్షులు ముత్యాల హరి కిషన్, ప్రధాన కార్యదర్శి కొండల అనిల్ కుమార్, ట్రెజరర్ కాంతం వేణుగోపాల్, ఉపాధ్యక్షులు తంగేడి పల్లి శ్రీధర్ ,గణపతి జగన్మోహన్రావు, జాయింట్ సెక్రెటరీ లు కొల్లేటి రాజశేఖర్ రావు, టీ విరాట్ సారథి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు అంబటి అనిల్ సాగర్ , అప్పర్ల నాగేశ్వరరావు, పబ్లిసిటీ సెక్రటరీలు ముత్యాల భాస్కర్ సాగర్, కొండాల ముకేశ్ సాగర్, కమిటీ సభ్యులు బర్ల రాజేందర్, మార్గ సతీష్ ,బల్గూరి రవీందర్, శ్రీరాల పాండు ,చందుపట్ల వినోద్ కుమార్ ,వెంకట్రావు సాగర్ ,వేముల అనిల్ కుమార్, అవిసెట్టి చంద్రకాంత్ ,మహాదేవ్ సాగర్, ముత్యాల ఉమేష్ చంద్ర తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముత్యాల హరికిషన్ ,తంగేడి పల్లి శ్రీధర్ ,కొండల అనిల్ కుమార్, కాంతం వేణుగోపాల్, కోయేటి రాజశేఖర్రావు ,విరాట్ సారథి, అంబటి అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

## నేడు విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం

### గోడపత్రికను ఆవిష్కరించిన ఆచారి, కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్ శుభం గార్డెన్స్లో జరుగనున్న విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలె జగన్నాదం తెలిపారు. ఈ మేరకు సోమవారం బిజెపి నాయకులు టి. ఆచారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకులు కౌలె జగన్నాదం, ఆవాంచ మురళిలు సమ్మేళనం గోడ పత్రికను ఆవిష్కరించారు. 23వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విశ్వకర్మలు పెద్ద ఎత్తున హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశానికి మల్కాజ్గిరి ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్, జాతీయ బిసి క మీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు హాజరవుతున్నారని కౌలె జగన్నాదం తెలిపారు.

# ఐఎన్టిఎస్ఓ విజేతల విజయ విహారం

## విజేతలను అభినందించిన శ్రీ చైతన్య ఎ.జి.యం సతీష్






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఐ.ఎన్.టి.ఎస్.ఓ సెకండ్ లెవల్ పరీక్షలు నిర్వహించారు. 1వ తరగతి నుండి 9వ తరగతి వర కు నిర్వహించిన ఈ పరీక్షలలో 1,2,3,4,5 శ్రేణులలో బంగారు పతకాలను సాధించి విజేతలుగా పలువురు విద్యార్థులు నిలిచారు. మొదటి బహుమతి మంగా చాణక్య 6వ తరగతి విద్యార్థికి లెనోవా ల్యాప్ ట్యాబ్, రెండవ బహుమతి ఇరమ్మెహ్రిన్ 5వ తరగ తి విధ్యార్థినికి లెనోవా ట్యాబ్, మూడవ బహుమతిగా నేతి మనోజ్ఞ 9వ తరగతి విద్యార్థిని స్మార్ట్ వాచ్ను సాధించారని శ్రీ చైతన్య ఏ.జి.యం సతీష్ తెలిపారు. విజేతలను ఎ.జి.యం సతీష్, ఆర్.ఐలు రవీందర్రెడ్డి, వెంకట్రెడ్డిలు విద్యార్థులను ప్రశంసించారు. జోనల్ కో ఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్ డీన్ మహేష్లు మాట్లాడుతూ విద్యార్థుల ఉమ్మడి కృషి ఉంటే ఎటువంటి విజయాలను అయినా సాధించవచ్చని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్య విజయాలకు సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మహేష్, ఏ.ఓ మల్లేశ్, సి. బ్యాచ్ ఇన్చార్జ్ యాదగిరిరావు, ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఇన్చార్జ్ శ్రీనివాస్, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గాయత్రినగర్లో డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఫేస్-2కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సోమవారం పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్, బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మార్కండేయ నగర్ పద్మశాలి భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జీ జహంగీర్ పాషా లు ముఖ్య అతిథులుగా హాజరై దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో, నాయకులు సోమ శేఖర్ రెడ్డి ,కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుమార స్వామి , బేతాళ బాలరాజు , మనెమ్మ ,లక్ష్మి నారాయణ పటేల్, మురళి పంతులు, శిరీష రెడ్డి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంపై జలమండలి శిక్షణ

- శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించిన ఎండి సుదర్శన్ రెడ్డి
- ఈపీటీఆర్ఐ ఆధ్వర్యంలో సంయుక్త నిర్వహణ







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాల్ని పెంచేందుకు జలమండలి, ఈపీటీఆర్ఐ, జీహెచ్ఎంసీ సంయుక్తంగా చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్లంబర్స్, మేస్త్రీలకు నేటి నుంచి 3 రోజుల పాటు (22, 24, 25 తేదీల్లో) శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి మొదటి రోజు శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. వాన నీటి సంరక్షణలో ఇంకుడు గుంతల నిర్మాణం ఎంతో ముఖ్యమన్నారు. దీని కోసం ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. అందులో భాగంగానే వాటి నిర్మాణంపై ప్లంబర్స్, మేస్త్రీలకు 3 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వీరంతా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉంటారన్నారు. జూబ్లీ హిల్స్ లో జలమండలి నిర్మించిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ ను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందులో వాన నీటిని ఒడిసి పట్టే వివిధ పద్ధతుల్ని చర్చించారు. శిక్షణ తీసుకుంటున్న వారు ఒకసారి ఆ పార్క్ ను సందర్శించాలని సూచించారు.మిగిలిన 24, 25 తేదీల్లో శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు 8639619366 ఫోన్ నంబరు ద్వారా లేదా.. . కి మెయిల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, జీఎం రాజేందర్, ఇంకుడు గుంతల నిర్మాణ ప్రత్యేకాధికారి జాల సత్య నారాయణ, రిసోర్స్ పర్సన్ కల్పన, ప్లంబర్స్, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ దాఖలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీ తరపున గడ్డం శ్రీనివాస్ యాదవ్ సోమవారం లక్డికాపూల్లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో, హైద రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం-09 నుంచి తన నామినేషన్ పత్రాలను హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశె ట్టినికల్సి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆయన వెంట పార్టీ ప్రతిని ధులు ఉన్నారు.

# ప్రజలకు ఏం చేశారని మీకు ఓట్లేయాలి

## సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ప్రజలకు ఏం చేశారని మీకు ఓట్లేయాలో చెప్పాలని కాంగ్రెస్, పార్టీల నాయకులను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద తలసాని శ్రీనివాస్ యాదవ్ అద్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. అదేవిధంగా సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించిందని విమర్శించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెప్పాలంటే వందకు పైగా ఉన్నాయని, కాంగ్రెస్, నాయకులు తాము చేసిన అభివృద్ధి ఒక్కటైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు తమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని నాటి ముఖ్యమంత్రి ఆశించి అనేక కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. 9 సంవత్సరాల ప్రభుత్వంలో పేద లు సైతం సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్ పండుగ సమయంలో ముస్లీం లకు, క్రిస్మస్ సమయంలో క్రిస్టియన్ లకు నూతన వస్త్రాల గిఫ్టులను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని విమర్శించారు. వారి ఓట్లు కావాలి కానీ వారి బాగోగులు మాత్రం పట్టించుకోరా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మేలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే పద్మారావు గౌడ్ గెలుపు ఖాయం అని స్పష్టం చేశారు.

**ఈ నెల 25 న నియోజకవర్గ సమావేశం ..** ఈ నెల 25 వ తేదీన ఉదయం 9.30 గంటలకు ప్యాట్నీ సర్కిల్ వద్ద గల మహబూబ్ కాలేజీ ఆవరణలో గల ఆడిటోరియంలో సనత్ నగర్ నియోజకవర్గ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్ లు హాజరవుతారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, పార్టీ అభిమానులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మే 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీ తో గెలుపు కోసం నియోజకవర్గ పరిధిలో చేపట్టవలసిన ప్రచార సరళి పై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. పాదయాత్ర లకు సంబంధించి రూట్ మ్యాప్ లను రూపొందించుకొని 25 వ తేదీన జరిగే సమావేశానికి వివరాలతో హాజరు కావాలని పార్టీ ముఖ్య నాయకులకు సూచించారు. సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, హన్మంతరావు, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కై లాబ్ యాదవ్, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, నాగులు, శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, రమణ, కూతురు నర్సింహ, గోపీలాల్ చోహాన్, బాసా లక్ష్మి, లలితా చౌహాన్, నాగమణి, రాణి కౌర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపే మా లక్ష్యం

## మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నేత సామ రమణారెడ్డి అన్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా మేడ్చల్ తరలి వెళ్తున్న సందర్భంగా.. సామ రమణారెడ్డి తన అనుచర ఘనముతో భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలతో తరలివెళ్లి ఎల్బీనగర్ చౌరస్తాలో స్వాగతం పలికి మేడ్చల్ కు నామినేషన్ వేయడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సామ రమణారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరిలో పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు ఖాయమేనని, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ రమణారెడ్డి తో పాటు ఖాదర్, నాగరాజు, కొండల్ రెడ్డి, కృష్ణ యాదవ్, మాధవరెడ్డి, నరేష్, ప్రభు మతిన్ తదితరులు పాల్గొన్నారు.



# నిధులు, ఇంటి అనుమతులకై సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందించిన మేయర్ శాంతి, ఉప మేయర్ శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ కోరారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలో సోమవారం జరిగిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రెవంత్‌రెడ్డిని వారు కలిసి నిధులు మంజూరుకై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జవహర్‌నగర్ కార్పోరేషన్‌గా మారిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, 28 డివిజన్‌లలో అత్యధికంగా నిరుపేదలు నివాసాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారని మేయర్, డిప్యూటి మేయర్‌లు సీఎం దృష్టికి తీసుకవెళ్లారు. ప్రత్యేక నిధులతో పాటు, కార్పోరేషన్‌లో నివసిస్తున్న అన్ని ఇండ్లకు ఇంటి అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరి కచ్చితంగా న్యాయం చేస్తుందని, ఇంటి అనుమతులకై అధికారులతో మాట్లాడుతానని, కావల్సిన నిధులు మంజూరు చేస్తానని సీఎం తెలిపినట్లు వారు తెలిపారు.

### శిక్షణ తరగతులకు గైర్హాజరైన వారిపై

# క్రిమినల్ చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్
- సస్పెన్షన్‌కు హెచ్‌ఓడిలకు సిఫార్సు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల విధులు కోసం నియమించబడిన అధికారులు శిక్షణ తరగతులకు గైర్హాజరైన 30 మంది పై జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కొరడా ఝులిపించారు. శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన సిబ్బందిపై ఆర్ పి యాక్ట్ 1951 సెక్షన్ 134 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

**★క్రిమినల్ కేసు నమోదైన సిబ్బంది వివరాలు..** 1) డి. సంజీవరావు, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్, బొల్లారం. 2) ఎండి. జహంగీర్, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్, బొల్లారం. 3) ఎస్.లింగమూర్తి, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్, చాదర్ ఘాట్ 4) మహమ్మద్ మహమూద్, సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ ఎడ్లికేషన్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఆనంద్ బస్తీ, దూద్ బౌలి, 5) ఆర్.సురేష్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సీనియర్ అసిస్టెంట్, డి ఈ ఓ కార్యాలయం, హైదరాబాద్ 6) టి. సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, డి ఈ ఓ కార్యాలయం, హైదరాబాద్. 7) కె.మాణిక్యం,స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్,తిరుమలగిరి. 8) మహమ్మద్ అన్వరుల్లా షరీఫ్, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, బండ్లగూడ. 9) జి.సురేష్, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయస్ హై స్కూల్, పాటిగడ్డ. 10) ఎస్.చంద్ర శేఖర్, సూపరిండెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సైఫాబాద్ లకిడికాపూల్. 11) కె.కుమార్, సీనియర్ అసిస్టెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, ఉస్మానియా యూనివర్సిటీ. 12) బి.రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ట్స్ కాలేజ్, ఓయూ. 13) కె.కిరణ్,అసిస్టెంట్ ప్రొఫెసర్, పిజి కాలేజ్, ఓయూ 14) . ఉపేందర్ రావ్, అసిస్టెంట్ ప్రొఫెసర్,కోటి ఉమెన్స్ కాలేజ్. 15) డా .ఐజి.శ్యాంసుందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కోటి ఉమెన్స్ కాలేజ్. 16) సి.సనత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కోటి ఉమెన్స్ కాలేజ్.17) ఎం.సతీశ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిజాం కాలేజ్. 18) జి. దేవేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిజాం కాలేజ్.19) షేక్ తన్వీర్ అహమ్మద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిజాం కాలేజ్. 20) డా.ఎం.నింగం అసిస్టెంట్ ప్రొఫెసర్, సైఫాబాద్ సైన్స్ కాలేజీ.21) డి.విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సైఫాబాద్ సైన్స్ కాలేజీ. 22) బి.తిరుపతి. పిటీఎల్,సైన్స్ కాలేజ్, సైఫాబాద్. 23) ఎం.రాములు, పిటీఎల్,సైఫాబాద్, సైన్స్ కాలేజీ. 24) డా.ఆర్. దేవేందర్, పిటీఎల్,సైఫాబాద్, సైన్స్ కాలేజీ. 25) కె. వెంకటేశ్వర్ రెడ్డి, డి ఎస్ టి ఓ కమర్షియల్ టాక్స్ శాఖ, పంజాగుట్ట డివిజన్. 26. దేసాయి జగదీశ్వర ప్రసాద్, ఏ సి టి ఓ/ఎస్ టి ఓ, కమర్షియల్ టాక్స్ శాఖ, చార్మినార్ డివిజన్.27. ఎం.కనకయ్య, ఏ సి టి ఓ/ఎస్ టి ఓ కమర్షియల్ టాక్స్ శాఖ, చార్మినార్ డివిజన్. 28) భద్రాద్రి చేపూరి, జూనియర్ లెక్చరర్, , జూనియర్ కాలేజ్, ఫాలక్ నామా. 29) సయ్యద్ అబ్దుల్లా జుబేర్, టీచర్,, బాయ్స్ జూనియర్ కాలేజ్, బార్కాస్. 30) వై.ప్రదీప్ కుమార్, ఇంగ్లీష్ టీచర్,, (-1), సికింద్రాబాద్.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్‌ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## ఛెలాపురాలో బేసిక్ ఇండక్షన శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డి.జి.పి. అభిలాష బిస్త్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలోని సైబరాబాద్, రాచకొండ, నిజామాబాద్,నల్గొండ,సిద్దిపేట్‌కు చెందిన ఎస్.సి.టి.పి.సి.లు 297 మంది ఏ.ఆర్. మహిళ లకు పాతనగరంలోని ఛెలాపురా ఎం.బి.ఎల్.సి. కేంద్రంలో 9 నెలలకోసం జరుగుతున్న "బేసిక్ః ఇండక్షన్ శిక్షణ కేంద్రాన్ని టి.ఎస్.పి.ఏ. డైరెక్టర్ ఎఫ్.ఏ.సి. ట్రైనింగ్ ఐ.జి. అడిషనల్ డి.జి.పి. అభిలాష బిస్త్ సోమవారం సందర్శించారు. కేంద్రం ప్రిన్సిపాల్ ఎం. బాపూరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ కమీషనర్ వి. సత్యనారాయణకూడ పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ డిజిపి అభిలాష బిస్త్ రిక్రూట్ ఎస్‌సిటిపిసిలనుద్దేశించి మాట్లాడుతూ లక్షలాది మంది అభ్యర్థుల మధ్య పోటీపడి మీరందరు చాలా కష్టపడి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగంను సంపాదించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఏంపికైన మీరందరు 9వారాలపాటు ప్రత్యేక శిక్షణకు ఏలాంటి ఆటంకం కలుగకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులోకూడ మీరు చేయబోయే దాదాపు 35 సంవత్సరాల సర్వీసు కాలంలో ప్రజల ఆస్తులకు తగిన రక్షణ కల్పించడంతోపాటు సమాజంపై పూర్తి అవగాహనను పెంపొందించే విధంగా ప్రజల ఆస్తులను కాపాడాలన్నారు. విధి నిర్వహణలోఉన్న సవాళ్ళను ఏలా ఏదుర్కోవాలో మంచి సూచనలు,అంతర్గతంగా ఏదురయ్యే సమస్యలను ఏదుర్కోడానికి,శాంతిని కొనసాగించడానికి మనమందరం శాయశక్తులా వృత్తి ధర్మాన్ని పాటించాలని ఆమె కోరారు. శాఖ సమయ పాలన,క్రమశిక్షణ ట్రైనింగ్ సమయంలో పాటించాల్సి ఉంటుందని, మీరందరు ఉద్యోగంలోకూడ అలవర్చుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యం ఈ శిక్షణ అని,24 గంటలు ప్రజల ధన,మాన ,ప్రాణ ఆస్తుల రక్షణకోసం శాయక్తుల కృషి చేయడానికికూడ ఇలాంటి సమయ పాలను ఎంతో సహకరిస్తుందన్నారు. మీరు వృత్తి ధర్మాన్ని,క్రమ శిక్షణతో, సమయ పాలనను పాటిస్తూ,కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తిస్తూ ఇటు పోలీసు శాఖకు,తల్లిదండ్రులకు చక్కటి పేరును తీసుకురావాలన్నారు. శారీరక ధృఢత్వం,మానసిక శక్తికోసం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,అందుకోసం ప్రత్యేకంగా జిమ్,లైబ్రరీలను కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెలాపురా ప్రిన్సిపాల్, అడ్మిన్ డి.సి.పి. ఎం. బాపూరావు, మాజీ ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, అడిషనల్ డి.సి.పి.లు, మద్దిపాటి శ్రీనివాస్,భాస్కర్‌రావు, ఏ.సి.పి.లు, రావే శంకర్, యాకుబ్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బి.జె.పి. అభ్యర్థిగా తాను గెలిస్తే,పాత నగరంలో మజ్లీస్ సాగించిన అక్రమాలపై ప్రత్యేక దృష్టి : కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మజ్లీస్ పార్టీ ప్రతిసారి జరిగే లోక్‌సభ ఏన్నికల్లో పాత నగరంలో విచ్చలవిడిగా రిగ్గింగ్‌కు పాల్పడడం,పోలింగ్ కేంద్రాల్లోకివెళ్ళి నకిలీ ఓట్లను వేసి ఏన్నికల్లో గెలిచి,పాత నగరంలో భూకబ్జాలకు,వక్ఫ్ బోర్డు,శ్మశాన వాటిక స్థలాను దర్జాగా కబ్జా చేస్తుందని,మజ్లీస్ పార్టీ ఆరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బి.జె.పి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత కోరారు. సోమవారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మజ్లీస్ పార్టీకి పాత బస్తీలో తనకు స్థానిక ప్రజలనుంచి వస్తున్న ఆదరణనుచూసి ఓర్వలేక తనమీద లేనిపోని వ్యాఖ్యలు చేస్తున్నారని,వచ్చే ఏన్నికల్లో మజ్లీస్ పార్టీకి ఓటమి తప్పదని ఆమె జోస్యం పలికారు. పాత బస్తీలో దొంగ ఓట్ల ఏరివేత,పోలింగ్ కేంద్రాలవద్ద రిగ్గింగ్‌ను అడ్డుకోడానికి రాష్ట్ర ఏన్నికల కమీషన్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తే, తప్పకుండా భాగ్యనగర్‌లో బి.జె.పి. జెండా ఏగరడం ఖాయమన్నారు.

## డాక్టరేట్‌ను అందుకున్న సిసిఎస్ ఏసిపి కె.ఎం. కిరణ్‌కుమార్‌ను సత్కరించిన కరస్పాండెంట్ ప్రభాకరాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్. విభాగంలోని ఈ.ఓ.డబ్ల్యు-5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ ఇటీవలే డాక్టరేట్‌ను అందుకున్న నేపథ్యంలో సోమవారం శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్ కరస్పాండెంట్ ,రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకరాచారి,తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి ఎస్.ఎన్.రెడ్డి,పోలీస్ నిఘా దినపత్రిక ఏడిటర్ కేమోజు శ్రీనివాస్,అసిస్టెంట్ ఏడిటర్ ఎం. రాంమోహన్‌లుకల్సి ప్రత్యేకంగా ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌కు శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రభాకరాచారి మాట్లాడుతూ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ సామాజీక సేవలను అందించడంలో ఏప్పటికి ముందుంటున్న ఆపద్భంధువుఅని ఆయన చెప్పారు. కిరణ్‌కుమార్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించియే ఆయనకు డాక్టరేట్‌తో ఘనంగా సత్కరించిందని ఆయన గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కిరణ్‌కుమార్‌లాంటి వ్యక్తి అటు తనకు అప్పగించిన విధులతోపాటు మరోవైపు సామాజీక సేవా కార్యక్రమాల్లోకూడ తానుసైతం సమాజాభివృద్ధికే అంటూ ముందుకు సాగడం ఎంతో అభినందనీయమన్నారు.



## జనసంద్రమైన కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళా సమ్మేళనం - నివేదిత సాయన్న



డిప్యూటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ప్రతీ గడప నుండి తరలి వచ్చిన అక్కా చెల్లెళ్ళు. దివంతగత సాయన్న కూతురు నివేదిత కు మద్దతుగా నిలిచిన కంటోన్మెంట్ మహిళా లోకం. మీ గెలుపే కోరుకుంటుంది మన కంటోన్మెంట్ జనమంతా అంటూ దద్దరిల్లిన సభా ప్రాంగణం. కంటోన్మెంట్ ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సాగిన ఈ సభలో ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి వర్యులు మల్లారెడ్డి గారు, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, బోర్డు మెంబర్లు,

## 'కలవరపెడుతున్న' సమాజం వారణాసి నాగలక్ష్మి కవిత్వం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః వారణాసి నాగలక్ష్మి తాజా కవిత్వం 'కలవరాలూ కలరవాలూ'.ప్రకృతి, మానవసంబంధాలు,స్నేహాలను ఇష్టపడే కవయిత్రి ఆత్మ కలరవాలు చేస్తున్నా, సమాజంలో జరిగే దుర్ఘటనలు మతహింస పట్ల ఆందోళన, మహిళలు, బాలకలు, బాలల పట్ల సమాజం చూపే నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం,ప్రపంచీకరణతో విధ్వంసమవుతున్న అన్నిరకాల వ్యవస్థలు, పర్యావరణం, ప్రపంచశాంతి కి వస్తున్న ముప్పు, తెలుగు భాష విశిష్టతలపై కవయిత్రి వారణాసి తనదైన స్పందనను విన్పించారు కవిత్వంలో . కవిత్వం రాయడంలో చేయితిరిగిన పనివంతురాలుగా ఈ కవిత్వంతో నిరూపిం చుకు న్నారు వారణాసి నాగలక్ష్మి.కొన్ని కవిత్వపాదాలు మీకోసం.. 145పేజీల్లో62కవితలున్నాయి ఈ సంకలనంలో.తాను పెరిగిన గ్రామీణ నేపథ్యం, ఉమ్మడి కుటుంబ వాతావరణం, ప్రేమలు, బంధాలు తనను కవయిత్రిగా మార్చాయని వారణాసి చెప్పుకున్నారు. ఉదయకిరణాలన్నీ ఆటోల్లో ఇరుక్కున్న బాల భానుళ్లై భూభారాన్ని వీపలు కెక్కించుకుని బతికి పోతున్నాయి(పే27)/రెండు సగాలూ సగౌరవంగా ఒకటైతే పూర్ణత్వం, ఒకదాన్నించి రెండోదాన్ని తీసేస్తే మిగిలేది శూన్యం(పే41)/దయచేసి నన్ను పిలవకు, ఇక వెనక్కిరాలేను..ఎందుకంటే నేను హృదిని,సాగిపోయిన నదిని,వసంత వేళ మొగ్గలు దాల్చిన పూపొదని(పే51)/మనసు..వెతలు జలలైన ఊటబావి,కళ్ళచేదలతో ఎంతతోడినా ఎంతకీ తరగనిదా జలనిధి!...ఇలా ఉంది వారణాసి నాగలక్ష్మి కవిత్వం. వామపక్షభావజాలం ఈ పుస్తకంలోని కవిత్వంలో కన్పిస్తుంది. ఫుల్ సామాజిక స్పృహ ఉంది. నాజూకైన మనసులో సమాజం పట్ల ఇంత అలజడి నింపుకుందా?అని విస్మయమవుతాం. అంతలోనే వానపడి వెలసిన తరువాత ప్రకృతిలా ఈ 'ఎర్ర'తివాచి తొలగిన వెంటనే నిజమైన వారణాసి కవిత్వం పరిమళం మనకు తాకక మానదు!

## గోషామహల్‌లో పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్. హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ సోమవారం గోషామహల్ నియోజకవర్గంలోని పలు కాలనీలు,బస్తీల్లో పాదయాత్రచేసి,స్థానికులనుకల్సి కరపత్రాలను అందజేసి,వచ్చే ఏన్నికల్లో బి.జె.పి. కాంగ్రెస్ పార్టీలకు ఓటువేస్తే, వచ్చేది ఏమి లేదని, బి.ఆర్.ఎస్. పార్టీకి ఓటువేసి గెలిపిస్తే, పార్టీ అధినేత కె.సి.ఆర్. అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయంచేసి,పాత బస్తీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువస్తారన్నారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పాత నగరవాసుల చెంతకు తీసుకువచ్చి,వారి జీవితాల్లో సరి కొత్త వెలుగులు నింపామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో, ఓట ర్లకు గాలంవేసి,పబ్బంగడుపుకుంటుందని, పాత బస్తీ బాగుపడాలంటే బి. ఆర్. ఎస్. పార్టీకే ఓటువేసి పట్టంకట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్.ఎస్. నేతలు శ్రీనివాస్ యాదవ్,గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు శీలం సరస్వతి,యూత్ అధ్యక్షులు నారాయణబాబు,కార్యదర్శి సురేష్, యూత్ అధ్యక్షులు సందీప్ రాజ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగ మణి,నాయకులు అమర్,నరేష్,శ్రీకాంత్‌తోపాటు పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం మొత్తం సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ వైపే చూస్తుంది

- గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని కిషన్ రెడ్డి ఎక్కడ ఉన్నారు...?
- ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తా అన్న అంబర్ పెట్ ప్లై ఓవర్ ఎందుకు పూర్తి కాలేదు..?
- అయిదు మంది ఎం.ఎల్.ఏ లు పట్టు బట్టి కష్టపడి పార్టీని గెలిపించుకుంటాం.
- ఓయూ విద్యార్థుల నాయకులు, విద్యార్థులు ఎప్పటికీ పద్మారావు గౌడ్ కి మద్దతు - దత్తాత్రేయ



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బౌద్ధ నగర్ డివిజన్ లోని రాఘవ గార్డెన్స్ లో బి.ఆర్.ఎస్ పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులకు , కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన పద్మారావు గౌడ్... ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేడే రాజీవ్ సాగర్ , బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామేశ్వర్ గౌడ్ ,కార్పొరేటర్లు సామల హేమ , కంది శైలజ , రాసురి సునీత , లక్ష్మి ప్రసన్న , స్థానిక బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆలకుంటా హరి , లింగాని శ్రీనివాస్ , కంది నారాయణ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు... అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో అయిదు మంది ఎం.ఎల్.ఏ లు ఉన్నాం.పట్టు బట్టి కష్టపడి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించుకుంటాం. కార్యకర్తలే పార్టీకి బలం.ప్రతి కార్యకర్తకి నేను అండగా ఉంటాను.ఈ ఐదు సంవత్సరాలలో సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి లో కిషన్ రెడ్డి చేసింది ఏమిటి అని ప్రజలకు చెప్పాలి. ప్రజలలో బాగా అవగాహన వచ్చింది ఎందుకంటే ఒకరు పార్టీ లు మారతారు..ఇంకొకరేమో దేవుళ్ళ పెరు చెప్తారు కానీ నేను మేము ఏం చేసినం అని బీజేపీ , కాంగ్రెస్ అభ్యర్థులు చెప్తలేరు. అయిదు సంవత్సరాలకు కేంద్రం నుండి 25 కోట్లు వస్తాయి కానీ కిషన్ రెడ్డి ఖర్చు పెట్టకుండా వృాఎధా చేస్తారు అని తెలిపారు. అడ్డగుట్ట డివిజన్లో కేవలం ఎం.ఆర్.ఓ కార్యాలయంలో కేవలం రేకుల షెడ్డు మాత్రం వెపించిండు. ఖైరతాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీకి అత్యంత మెజారిటీతో గెలుస్తాము అని పేర్కొన్నారు. గత రెండు మూడు రోజులు అంబర్పేట్ కానీ హైదరాబాద్ మొత్తం ఎక్కడికి వెళ్లిన ప్రజలు కార్ కి ఓటేసి గెలిపిస్తామని అంటున్నారని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన సికింద్రాబాద్ నుండి 60,000 పైన మెజారిటీ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఓయు విద్యార్థి సంఘం నాయకుడు దత్తాత్రేయ మా ఓయూ విద్యార్థి నాయకులందరూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ కి మద్దతు తెలువుతూ అని తెలిపారు. ఉద్యమ సమయంలో విద్యార్థులకు అండగా ఉండి , పోలీసులు మాపై దెబ్బలు పడకుండా ఆపిన నాయకుడు పద్మారావు గౌడ్ కు మా మద్దతు ఎప్పటికి ఉంటుంది అని పేర్కొన్నారు. పద్మారావు గౌడ్ ని ఎందుకు గెలిపించాలంటే కాంగ్రెస్ , బిజెపి వాళ్ళు ఢిల్లీ గుప్పిట్లో ఉంటారు.అదే పద్మారావు గౌడ్ అయితే తెలంగాణ గళం , బలం పార్లమెంట్ లో వినిపిస్తాడు అని సమస్యలను పరిష్కరిస్తాడుఅని తెలిపారు.

# ఆర్థిక స్వావలంబనతో భవిష్యత్తుకు భరోసా

## - బంధన్ లైఫ్ ఎండీ, సీఈవో సతీశ్వర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్థిక స్వావలంబనతో భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని బంధన్ లైఫ్ ఎండీ, సీఈవో సతీశ్వర్ బీ తెలిపారు. బంధన్ లైఫ్ ను గతంలో ఏగాన్ లైఫ్ ఇన్సూరెన్సా పిలిచేవారన్నారు. భారత్ కి ఉడాన్, బంధన్ సే అనే కొత్త ట్యాగ్ లైన్, పెరుగుతున్న 'మొగ్గ' కొత్త లోగోతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. వేగవంతమైన వృాఎద్ధికి స్థానం కల్పించిన సంస్థలు, వ్యక్తులు, కుటుంబాల ఆర్థిక ఆకాంక్షలు నెరవేర్చుకోవడానికి సహకరించనున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మా దృాఎష్టి సెట్ చేయబడిందన్నారు. సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన భారతదేశం ఆర్థిక విశ్వాసాన్ని సాక్షాత్కరిస్తుందన్నారు. '2047 నాటికి అందరికీ బీమా' కోసం ఐఆర్డీఏఐ విజన్ కింద బీమా రంగం వృాఎద్ధికి సిద్ధంగా ఉందన్నారు. బంధన్ లైఫ్ తన పరిధిని విస్తరించడానికి, దేశవ్యాప్తంగా వ్యక్తులను శక్తివంతం చేయడానికి ఈ వేగాన్ని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. భారతదేశం కలలు, ఆకాంక్షలను పెంపొందించడంలో, సాధికారత కల్పించడంలో మా అంకిత భావానికి తిరుగులేదన్నారు. బంధం బలం ఒకరిని మరింత ఎత్తుకు నడిపించగలదని విశ్వసిస్తున్నామని తెలిపారు. బంధన్ లైఫ్ వాటాదారులు ఉన్నత స్థాయి కి వెళ్లడానికి వీలు కల్పిస్తుందన్నారు. అత్యుత్తమ డిజిటల్ ఆవిష్కరణలను మిళితం చేసే సమగ్ర బీమా సంస్థగా మారడానికి వ్యూహాత్మక మార్పును సూచిస్తుందన్నారు. బంధన్ లైఫ్ ఐటీమ్ ప్రైమ్ ఉత్పత్తి పేర్లు కొత్త దిశను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ..లో మరిన్ని ఆఫర్ల కోసం సందర్శించాల్సిందిగా కోరారు.

# జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ శాతం పెరగడానికి పలు విద్యా సంస్థల్లో, పలు విధుల్లో అవగాహన. ర్యాలీలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు ర్యాలీలు, అవగాహన సమావేశాలు ముమ్మరంగా చేపడుతున్నారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ అసోసియేషన్, స్వయం సహాయక సంఘాల మహిళలకు స్లమ్, టౌన్ ఫెడరేషన్ సమావేశాలు ఏర్పాటు చేసి వారికి ఓటు హక్కు వినియోగం, ఓటు హక్కు ఓటర్ల బాధ్యత ను తెలియజేయడమే కాకుండా ఓటు తప్పని సరిగా వేసి ప్రజాస్వామ్యం నకు దోహద పడిన వారవుతారని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ యుతంగా ఓటు వేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ అవగాహన కార్యక్రమంలో వివరిస్తున్నారు.ముఖ్యంగా జిహెచ్ఎంసి అర్బన్ కమ్యూనిటీ విభాగం ద్వారా చిరు వ్యాపారులకు, వివిధ కమ్యూనిటీ పెద్దలకు, యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ ఓటర్ల కు చైతన్య కార్యక్రమాలు ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచే దిశగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యక్రమం గా తీసుకొని పోతున్న నేపథ్యంలో నగర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిస్తూ ముందుకు పోతున్నది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరుందో లేదో మరొక సారి, అదేవిధంగా మీ పోలింగ్ బూత్ ను కూడా చెక్ చేసుకోవాలని ఈ ఓటరు చైతన్య కార్యక్రమంలో వివరిస్తున్నారు.




# కవాడిగూడలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం



ముషీరాబాద్,మేజర్న్యూస్ : సికింద్రాబాద్ పార్టమెంటరీ నియోజకవర్గం బీఆర్ఎస్అభ్యర్థి పద్మరావు గౌడ్ ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్లో వీరహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్యువనేత ముఠాజయసింహ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేపూజలు నిర్వహించారు.కవాడిగూడలో పాదయాత్ర నిర్వహించారు. ఏ ఎన్నికలున్నా కవాడిగూడ వీరహరనుమాన్ ఆలయం నుండి బీఆర్ఎస్ ప్రచారం చేయడం ఆనవాయితీగా ఉంది.దుఖాణాలతో పాటు గల్లీలోని ప్రతి ఇంటికి వె ళ్ళి బీఆర్ఎస్ప్రచారం నిర్వహించింది. అన్ని డివిజన్ల బీఆర్ఎస్కీలకనేతలు ,కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొని సందడిస చేసారు.

## 'ఢీ' అంటే 'ఢీ



ముషీరాబాద్ నియోజకవర్గంలో ఇక ఎన్నికల ప్రచారం షురూ అయ్యింది ,బీఆర్ఎస్, బీజేపీలు ప్రచారానికి శంఖం పూరించాయి. భానుడి వేడితో పాటు ఎన్నికల వేడి ఇక ఈ నియోజకవర్గంలో ప్రారంభమైందనే చెప్పాలి. ఇక వరుస పాదయాత్రలు, సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అన్ని ప్రధాన పార్టీలు కాంగ్రెస్ దానం నాగేందర్, బీఆర్ఎస్ పద్మారావు, బీజేపీ కిషన్రెడ్డిలు బూత్ స్థాయి కీలకనేతల సమావేశాలు పూర్తిచేసాయి. కమిటీలు పూర్తిచేసారు కూడా. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో బూత్స్థాయి కార్యకర్తలు లేకపోవడం వల్లే విజయం సాధించలేకపోయినట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. దీంతో ఈసారి అన్ని పార్టీలు బూత్స్థాయి కార్యకర్తలను పటిష్టం చేసాయి.అనిల్కుమార్యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు పంపడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ ఉంది. బీజేపీ పార్టీకూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రతి స్టెప్ను జాగ్రత్తగా వేస్తుజదని కార్యకర్తలు మాట్లాడుకోవడం కన్పించింది. కవాడిగూడలో బీఆర్ఎస్ సోమవారం ప్రచారం ప్రారంభించింది. కార్యకర్తల్లో ఈ ప్రచారం సందడి రేపింది.ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజయసింహా, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్రెడ్డిలు పద్మారావు గెలుపుకోసం పూర్తిస్థాయిలో పనిచేసేందుకు క్రియాశీలకంగా ప్రణాళికలతో ప్రచారినికి సిద్ధమయ్యారు.

## సీతాఫల్మండి డివిజన్లో బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్లో అన్ని బూతులలో ఇంటింటికి తిరుగుతూ నరేంద్రమోడీ ని మూడోసారి ప్రధాన మంత్రి చేయాలని కిషన్ రెడ్డి ని రెడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డోర్ పోస్టర్స్ వాల్ పోస్టర్ కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం ప్రజలతో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న గంగాపురం కిషన్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. అవినీతి అక్రమాల టిఆర్ఎస్ పార్టీని, 6 గ్యారంటీలు మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందేనని, ఈ సారి కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి కిషన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఖయ్యూం, రాజు, రాము మరియు నమో టీం సభ్యులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్న్యూస్ : చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇవాళ రాజేందర్నగర్లోని కార్యాలయంలో తన నామినేషన్ను దాఖలు చేశారు. కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్, రాజ్యసభ సభ్యులు, మోర్చా జాతీయ అధ్యక్షుడు కే. లక్ష్మణ్ వెంట రాగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ ను దాఖలు చేశారు.ఈ సందర్భంగా పీయూష్ గోయెల్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికన్నారు. నరేంద్ర మోదీ మూడో సారి ప్రధాని మంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎదురు లేదన్నారు. ప్రతిపక్షాలు తమ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఇండియా కూటమి పేరుతో ఏకమయ్యాయన్నారు. అయితే ఆ కూటమిలోని పార్టీలకు ఒకరంటే మరొకరికి పడదని పియూష్ గోయెల్ ఎద్దేవా చేశారు.